క్లుప్తంగా

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంజీ రెడ్డి

తనకల్లు: బిక్కారివాండ్లపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త చాంద్‌బాషా (40) గుండె పోటుతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, యువనేత ఎంజీ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం దహన సంస్కారాల కోసం రూ. 20 వేలును అందజేశారు. నాయకులు దేశాయి సంజీవరెడ్డి, వినోద్‌కుమార్, సమర సింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, శివారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా

నల్లచెరువు: సంజీవిపల్లి వద్ద జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు సంజీవిపల్లి సమీపంలో మంగళవారం రాత్రి మదనపల్లి వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి అదుపు తప్పి డివైడర్ ఢీకొని బోల్తా పడింది. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు ప్రమాదం నుంచి క్షేమంగా బయటపడ్డారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్



పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు క్యూలో ఉద్యోగులు

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమం సజావుగా సాగింది. రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి పోలింగ్‌ను పర్యవేక్షించారు. బుధవారం ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉదయం 7గంటలకే పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవచ్చని ఆర్వో తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్లు 1,092, సత్యసాయి జిల్లాలోని మిగిలిన 5 నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్లు 60, ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్లు 184 మొత్తం 1,336 పోస్టల్ బ్యాలెట్లు నమోదయ్యాన్నారు. వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ సీఐ అశోక్‌కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ శ్రీనివాస్‌లు బందోబస్తు నిర్వహించారు.

రుణాల రెన్యూవల్‌కు రైతుల అవస్థలు

కనగానపల్లి: ఖరీఫ్ పంట రుణాలను రెన్యూవల్ చేసుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. మండలంలోని మామిళ్లపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో రైతుల ఆధార్‌కార్డులు, పట్టాదారు పాసుపుస్తకం నకలు, వన్‌బీతో పాటు అన్ని సర్వే నంబర్లకు అడంగల్ కాపీలు తీసుకుని రావాలని నిబంధనలు పెట్టారు. వీటికి తోడు జామీనుదారుల సంతకాలు, హామీ పత్రాలు, బీమా పాలసీలంటూ బ్యాంకు అధికారులు ఇబ్బంది పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇక ఈ బ్యాంకు మేనేజర్ ప్రదీప్ రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గంటల కొద్ది బ్యాంకులో వేచి ఉన్నా పనులు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా రుణాలు రెన్యూవల్ చేయాలని జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యుడు మహదేవ్, సంఘం నాయకులు బాలరాజు, మల్లికార్జున బ్యాంకు బ్యాంకు మేనేజర్ ప్రదీప్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

'ఫ్యాన్' ప్రభంజనం ఖాయం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థిస్తున్న నాయకులు

ఎన్‌పీకుంట: సార్వత్రిక ఎన్నికలలో 'ఫ్యాన్' ప్రభంజనం ఖాయమని మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు అన్నారు. మండలం లోని తిమ్మమ్మ మర్రిమాను, ఎదురుదోన పంచాయతీలో వారు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, వైస్‌ఎంపీపీ కేశవరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి బ్యాలెట్ నమూనా పత్రాలను పంచి, ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్‌అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, ఉపసర్పంచ్ సబీసాబ్, వాటర్‌షెడ్ చైర్మన్లు బయారెడ్డి, క్రిష్టారెడ్డి, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, సచివాలయ కన్వీనర్లు కేశవ, క్రిష్టారెడ్డి, వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మధుసూదన్, సిద్దారెడ్డి, సాంబ, విజయారెడ్డి, సత్యనారాయణరాజీ, అంజినప్ప నాయుడు, నరసింహయ్య, పురుషోత్తంరెడ్డి, కుమార్‌నాయుడు, చంద్రశేఖర్‌నాయుడు, రంగారెడ్డి, వెంకటేష్, తిరుమలనాయుడు, సుబ్బారెడ్డి, నరసింహులునాయుడు, గంగాద్రి, నారాయణ, ఓబులేశు, శేఖర్‌నాయుడు, రామచంద్ర, కిష్ట, వెంకటేష్ పాల్గొన్నారు.

కేతిరెడ్డికి అడుగడుగునా బ్రహ్మరథం

- పట్టణంలో ప్రచారానికి అనూహ్య స్పందన
- సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని కేతిరెడ్డి పిలుపు



ధర్మవరంలో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



భారీ గజమాలతో కేతిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

ధర్మవరం: పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మంగళవారం పట్టణంలోని 9,10,11,14వ వార్డులో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో, గుమ్మడి కాయలతో దిష్టి తీస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. అభిమానులు భారీ క్రేన్‌తో గజమాలలు వేసి కేతిరెడ్డిని సత్కరించారు. స్థానిక చిన్నూరు రోడ్డు నుండి తేరుబజార్, మార్కెట్ వీధి, అసార్ వీధి, లోనికోట మీదుగా ప్రచారం సాగింది. ఈ సందర్భంగా కేతిరెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రెండు పర్యాయాల్లో పట్టణంలో 25వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. శివారు ప్రాంతాల్లో ఇళ్లు కాదు ఊళ్లు నిర్మించామన్నారు. పట్టణానికి అతి చేరువలో రూ.లక్షల విలువైన ఇంటిస్థలాన్ని అక్కచెల్లెమ్మలకు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

డీబీటీ ద్వారా రూ.3200 కోట్ల జమ

ఈ ఐదేళ్లలో నవరత్నాల పథకాలతో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు(94 శాతం) రూ.3,200 కోట్లు నగదును డీబీటీ ద్వారా జమ చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే రూ.5వేల కోట్లకు పైగా నిధులతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మోసానికి మారుపేరు చంద్రబాబు అని ఈ ఎన్నికల్లో పొరపాటున బాబుకు అవకాశమిచ్చారంటే పేద వారు మరింత పేదవారవుతారన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో చంద్రబాబు వస్తారని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 13 జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వార్డు ఇన్‌చార్జ్‌లు మాసపల్లి సాయికుమార్, పెణుజూరు నాగరాజు, కృష్ణాపురం జమీర్ అహ్మద్, అత్తార్ జిలాన్‌బాషా, తొండమాల రవి, తొండమాల ఉమాదేవి, గజ్జల శివ, చాంద్‌బాషా, గడ్డం కుళ్లాయప్ప, గడ్డం కుమార్, ముస్తాక్‌అహ్మద్, పాలసూరి, అరిగెల రమేష్‌బాబు, బ్రహ్మ, కేతాలోకేష్, ఉడుముల రాము, గోరకాటి పురుషోత్తంరెడ్డి, సుబ్బారెడ్డి, చిన్నూరు రమేష్, లోనికోట అమర్, జెన్నే నూరి,గవ్వల నారాయణస్వామి, ముక్తం ఈశ్వరయ్య, ముక్తం మణిదీప్, బడిగింజల రమణ, బోయ నర్సింహులు, వడ్డే శ్రీను, జాకీర్, ఆజంతా క్రిష్ణ, తీర్థాల వెంకటరమణ, సుభాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల మాటలు నమ్మి మోసపోవద్దు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేతలు చెబుతున్న మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలకు సూచించారు. నాయనపల్లి, తురకవారిపల్లిలో మంగళవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జొల్లిరెడ్డి అశ్వర్థ తదతరులతో కలసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాగైనా గద్దె నెక్కాలని చంద్రబాబు, ప్యాకేజీ స్టార్ పవన్‌కళ్యాణ్ సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి పూనుకున్నారన్నారు. వారికి బీజేపీ వంతపాడడం సిగ్గు చేటన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు పంటరుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను తుంగలో తొక్కాడన్నారు. గత ఎన్నికల హామీలను అమలు చేయకుండా ఓట్ల కోసం మళ్లీ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్న కూటమి నేతలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బోయ శాంతమ్మలను అఖండ మెజారిటీతో గెలిపించాలనని ప్రజలను కోరారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పారాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, అగిలే శంకర్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, నాయకులు గరుడమ్మగారి రూపేష్‌రెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ దస్తగిరి, అన్వర్, గద్దె రాజేష్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, నల్లాపురం బాలరమణారెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, యలక శ్రీనివాసరెడ్డి, పాటిల్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నాయనపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

1బీలు జారీ చేయాలని ఆందోళన

బత్తలపల్లి: పంట రుణాల కోసం 1బీలు జారీ చేయాలని కోరుతూ మంగళవారం రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయప్ప రైతులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులతో సమస్య తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ శివశంకర్‌నాయక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మ్యానువల్‌గా 1బీ జారీ చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



ఫ్యాన్ గుర్తుకు ఓటువేయాలని కోరుతున్న పూల శ్రీనివాసులురెడ్డి

తలుపుల: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం ఆయన ఈదులకుంట్లపల్లి, పులిగుండ్లపల్లి పంచాయతీలోని గ్రామాల్లో మాజీ సర్పంచ్‌లు నరసింహారెడ్డి, మదుసూదన్‌రెడ్డి, రాజారెడ్డి, సర్పంచ్ నుగు బమ్మ, ఎంపీటీసీ లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సింగిల్‌విండో మాజీఅధ్యక్షుడు గిరిధరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ రఫినాయక్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, నాయకులు కొండారెడ్డి, హరినాథరెడ్డి, లేపాక్షిరెడ్డి, నారాయణరెడ్డి, దయ్యాల క్రిష్ణ, నారాయణస్వామిరెడ్డి, సుబ్బయ్య, అంజినేయులు, గెండి అంజినేయులు, శ్రీరాములు, శ్రీనువాసులు పాల్గొన్నారు.

కేతిరెడ్డిని మరోసారి గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి



ముద్దనపల్లిలో ప్రచారం చేస్తున్న రామకృష్ణారెడ్డి

ధర్మవరం రూరల్: ధర్మవరం ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటక్రిష్టారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం వసంతపురం, గరుడంపల్లి, మల్కాపురంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ధర్మవరం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి దక్కుతుందన్నారు. నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలంటే కేతిరెడ్డితోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శాప్ డైరెక్టర్ ఓబిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్నకృష్టారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగానందరెడ్డి, చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, మండల కన్వీనర్ పోతుకుంట రామయ్య, తుమ్మల మధుసూదన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, దేవరకొండ రమేష్, విశ్వనాథరెడ్డి, గురుమూర్తి, చెలిమి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం నల్లబోయనపల్లి, కాటమకుంట, ముద్దనపల్లి, మాల్యవంతంలో ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గసభ్యులు కమతం ఈశ్వరయ్య, సర్పంచులు కంచనగారి రాజశేఖర్‌రెడ్డి, చల్లా కరుణాకర్‌నాయుడు, చెడిపోతుల గోపాల్, మాజీ సర్పంచు గొల్లపల్లి నరసింహారెడ్డి, లక్ష్మీనారాయణ, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ పార్వతి, కోటి సురేష్, బీసీ సెల్ నాయకులు రామాంజనేయులు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, గుర్రం నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి, రామలింగారెడ్డి, ఓబిరెడ్డి, ప్రసాదరెడ్డి, చిన్న వెంకటరెడ్డి, కేశవరెడ్డి, కొండారెడ్డి, దివాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, బోయ సాంబ, సూర్యనారాయణ, శ్రీనివాసులు, దేవేంద్ర, నరేంద్ర, సురేష్, శేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సింగమనేని నూరీ, డీలర్ వెంకటేష్, గంగప్ప, మారుతి, శేషయ్య పాల్గొన్నారు.

తాడిమర్రి: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయభేరి మోగించడం ఖాయమని సీనియర్ నేత ఏబీ ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఎం.అగ్రహారంలో మంగళవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిని, ఎంపీగా బోయ శాంతమ్మలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ రోజా రమణి, నాయకులు రాజేంద్రప్రసాద్, నన్నప్పయ్య, హరినాథ్, శివయ్య, రాజశేఖర్, గోపాల్, ఓంకుమార్, శివయ్య, నన్నుబాషా తదితరులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు, వంచనకు మధ్యే పోటీ



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

- ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ఇచ్చిన మాటకు కట్టుబడి కరోనా లాంటి కష్టకాలంలోనూ పథకాలు అందించిన జగనన్న విశ్వసనీయతకు, ఎన్నికల తర్వాత మేనిఫెస్టోనే మాయం చేసిన చంద్రబాబు వంచనకు మధ్యే ఎన్నికలు జరుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్‌మక్బూల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మక్బూల్ మాట్లాడుతూ సీఎం జగనన్న మానస పుత్రికైనటువంటి వలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పే దమ్ము తమకుందన్నారు. జన్మభూమి కమిటీలను మళ్లీ తీసుకొస్తామని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అని సవాల్ విసిరారు.

పాలన చూసి ఓటేయమే దమ్ముందా బాబూ

14 ఏళ్ల పాలనను చూసి ఓటేయమే దమ్ము చంద్రబాబుకు ఉందా అని మక్బూల్ ప్రశ్నించారు. తనా పాలనను చూసి ఓటేయని దమ్ము జగనన్నకు ఉందన్నారు. విద్యా వ్యవస్థను మెరుగుపరిచి భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి చదువు అని చెప్పే జగనన్నకు, పురుషులకు మంచి మద్యాన్ని సరఫరా చేస్తానని చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. మరోసారి అధికారం చేపడితే పేదలకు రెండింతలు మేలు చేస్తానని జగనన్న చెబుతుంటే, మేం గెలిస్తే ప్రత్యర్థుల అంతు చూస్తాం, పాతాళానికి తొక్కేస్తామని చెప్పే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెబుతున్నారన్నారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బాకుంట రాజశేఖర్ రెడ్డి,కౌన్సిలర్లు ఇస్మాయిల్,గౌతమి ఓంప్రకాష్, మాజీ సర్పంచ్ ఇంద్రప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



'గాండ్లపెంటలో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పెద్దయల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కదిరి అర్బన్: కే. బ్రాహ్మణపల్లి పంచాయితీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. నమూనా ఈవీఎం ద్వారా ఓటు ఎలా వేయాలో చూపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మధుకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్‌అహ్మద్ తరఫున వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ 13వ తేది జరిగే ఎన్నికల్లో 'ఫ్యాన్'గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, జేసీఎస్ కన్వీనర్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర బీసీ కన్వీనర్, మైనార్టీ కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నల్లచెరువు: దేవరింటిపల్లి,నల్లచెరువు, వనంవారిపల్లి,పెద్దయల్లంపల్లి, కె.పూలకుంట,దామవాండ్లపల్లి, గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ల ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, సర్పంచ్ పంచరత్నమ్మ, యూసుఫ్, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సుమియా, జొన్నా సుజాత, భాస్కర్‌రెడ్డి, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, అగ్రి అడ్వైజరీ చైర్మన్ ముస్తఫా, మైనార్టీ జిల్లా కార్యదర్శి నజీర్, రైతు సంఘం కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొళిపల్లి శ్రీనివాసులు, మౌలాలి, మాధవరెడ్డి, బావాఖాన్, రఫీ, మంజునాథ నాయుడు, సూర్యశేఖర్‌రెడ్డి, అల్లాపల్లి రామాంజనేయులు, రమేష్ నాయుడు, రాంజేంద్ర ప్రసాద్, సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్, డీజే ఈశ్వర్‌రెడ్డి, దొడ్డప్ప, హనుమంతు రెడ్డి, ఎస్ శంకర్, నవాజ్‌ఖాన్, సిద్దా ఆదెప్ప, అరిటి ఖాసీం, చిన్నపల్లి హరి, కడపల భాస్కర్‌రెడ్డి రామ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకుందాం



హరియాన్‌చెరువులో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెన్నేకొత్తపల్లి: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. మంగళవారం హరియాన్ చెరువు, యర్రంపల్లి, దామాజిపల్లి, నాగసముద్రం, బసినేపల్లి, ప్యాదిండి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతూ మరిన్ని పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని సూచించారు. చంద్రబాబు చెప్పే అబద్ధాలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యేతో పాటు ఆయన సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డికి గ్రామాల ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతూ పూల వర్షం కురిపించారు. అనంతరం రామగిరి మండలం కొండాపురం గ్రామానికి చెందిన నారాయణస్వామి, కురుబ ఆనంద్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

చెన్నేకొత్తపల్లి: వెంకటాంపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వెంకటాంపల్లికి చెందిన శివారెడ్డి, చాకలి రాజప్ప, చాకలి రవి, హరిజన అంజి తదితరులు ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో మక్బూల్ అహ్మద్



పార్టీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా

కదిరి టౌన్: మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో షమీల్, ఇమ్రాన్ ఆధ్వర్యంలో టీడీపీ నుంచి అమ్మాజాన్, షబానా, షాహినా, గంగులమ్మ, ఉష, రేష్మ, నాజీ, సోనీ, శ్రీనిజ, జయమ్మ, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డితో పాటు 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. తన కార్యాలయంలో తన కార్యాలయంలో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీ.ఎస్.మక్బూల్ అహ్మద్ వారికి కండువాలు వేసి పార్టీలోకి స్వాగతించారు. జగనన్న సంక్షేమ పథకాలు నచ్చే వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. బీఎస్ మక్బూల్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ఎదురుదోన నుంచి 40 కుటుంబాలు చేరిక..

ఎన్‌పీకుంట: ఎదురుదోన గ్రామానికి చెందిన సుమారు 40 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీకి చెందిన జి.ఓబులేశు, జి.ప్రసాద్, టైలర్ ఓబులేశు, డి.గంగాద్రి, నాగార్జున, భాస్కర్, రామాంజులు, రాజు, రమణప్ప, ఓబులేశు, సింహాద్రి, భానుప్రసాద్, జి.వెంకటరమణ, జి.రమణప్ప, పెద్దన్న, క్రిష్ణప్ప తదితరులు పార్టీ సీనియర్ నాయకులు బాలక్రిష్ణనాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ సామిరెడ్డి, మాజీ సర్పంచ్ వి.రాజారెడ్డి, అల్లాబక్షు, రెడ్డప్ప, ఖాదర్‌బాషా, నారాయణస్వామి, రంగారెడ్డి, నారాయణ, అంజినప్పనాయుడు, విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించండి



ఉస్తినపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తనకల్లు: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆదరించాలని కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత ఎంజీ రెడ్డి కోరారు. ఉస్తినిపల్లిలో మంగళవారం వారు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ 'ఫ్యాన్' గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, నాయకులు బైక్ భాస్కర్‌రెడ్డి, గణేష్ రెడ్డి, లాయర్ షైబుల్లా, బషీర్, భక్తవత్సలరెడ్డి, భాను ప్రకాష్, భాస్కర్‌రెడ్డి, నాగభూషణ, సలీం, అహమ్మద్, రామ్‌దేశాయ్, బాబ్‌జాన్, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, బీఎస్ నిజాం, తబ్రేజ్, బాల్‌రెడ్డి, నాగార్జునరెడ్డి, జంగంరెడ్డి, సమరసింహారెడ్డి, వినోద్‌కుమార్, మాధవరెడ్డి, నీలకంఠారెడ్డి, రామమోహన్‌రెడ్డి, గోపాల్, శంకర్‌రెడ్డి, జవహరుద్దీన్, ముస్తఫా, పవన్, మహేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పోరెడ్డి హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.